# ఎన్‌హెచ్‌ఎం స్కీమ్ ఉద్యోగుల ఆందోళన

## మోకాళ్లపై కూర్చొని నిరసన
## రెగ్యులర్ చేయాలని డిమాండ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఎన్‌హెచ్‌ఎం స్కీములో పని చేస్తున్న అకౌంటెంట్స్, డిఇఒలు, సపోర్టింగ్ స్టాఫ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని హైదరాబాద్ కోఠి డిఎంహెచ్ఎస్ క్యాంపస్ ఆవరణలో బుధవారం ధర్నా చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 7వ రోజు ఆందోళన కొనసాగించారు. మోకాళ్ల మీద కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు బాల సుబ్రహ్మణ్యం శ్రీమణి, శ్రీలక్ష్మి మాట్లాడుతూ.. ఉద్యోగులకు సమన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భార్గవి, లోకేష్, ప్రకాష్, హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల ఉద్యోగులు పాల్గొన్నారు.


**GOWRA LEASING & FINANCE LIMITED**

GOWRA GROUP

Regd Office:501, 5th Floor, Gowra Grand, Behind Gowra Plaza, #1-8-384 & 385, S.P.Road, Begumpet, Secunderabad - 500003.
CIN : L65910TG1993PLC015349

**ప్రకటన**

**ఇన్వెస్టర్స్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ కు ఈక్విటీ వాటాల బదిలీ**

for GOWRA LEASING & FINANCE LIMITED
Sd/-
(GOWRA SRINIVAS)
Managing Director
(DIN: 00286986)

Place: Secunderabad
Dated: 05-09-2023



**FOURTH GENERATION INFORMATION SYSTEMS LIMITED**

Regd. Off: Flat No 301, Saai Priya Apartment, H.No 6-3-663/7/6/301, Jaffer Ali Bagh, Somajiguda, Hyderabad, Telangana – 500082. T: 040-23376096; E-mail: info@fgisindia.com, Website: www.fgisindia.com, CIN: L72200TG1998PLC029999

**25వ వార్షిక సర్వసభ్య సమావేశం, రిమోట్ ఇ-ఓటింగ్ సమాచారం మరియు పుస్తక ముగింపు ప్రకటన**

by Order of the Board of Directors
For Fourth Generation Information Systems Limited
Sd/-
C. N. Somasekhara Reddy
Managing Director
DIN: 02441810

Place: Hyderabad
Date: September 06, 2023



**ADITYA ISPAT LIMITED**

Plot No: 20 Phase V, IDA, Jeedimetla, Hyderabad - 500055
CIN. L27109TG1990PLC012099, Website: www.adityaispat.com
Phone: +914023773675, Fax: +914023746169

**32వ వార్షిక సర్వసభ్య సమావేశం, పుస్తకం ముగింపు మరియు ఇ-ఓటింగ్ సమాచార ప్రకటన**

For ADITYA ISPAT LIMITED
Sd/-
Alphonsa Domingo
(Chief Finance Officer)

Place: Hyderabad
Date: 06-09-2023


## ఆత్మహత్యాయత్నం చేసుకున్న

# ఇద్దరు విద్యార్థినులు మృతి

- శోకసంద్రంలో ఇరు కుటుంబాలు
- ఘటనపై పలు అనుమానాలు
- ఆకతాయిలు ఫొటోలను మార్ఫింగ్ చేయడం వల్లే..?

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నల్లగొండ జిల్లా కేంద్రంలో మంగళవారం గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన ఇద్దరు డిగ్రీ విద్యార్థినులు పరిస్థితి విషమించడంతో బుధవారం తెల్లవారుజామున మృతిచెందారు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నార్కట్‌పల్లి మండలం అమ్మనబోలు గ్రామానికి చెందిన ఎనగతుల మనిషా(20), నక్కలపల్లి గ్రామానికి చెందిన దంతరబోయిన శివాని(20) నలగొండలోని మహిళా డిగ్రీ కళాశాలలో బిజెడ్‌సి సెకండ్ ఇయర్ చదువుతున్నారు. ఇద్దరూ నార్కట్‌పల్లిలోని ఒకే కాలేజీలో కలిసి ఇంటర్ చదివారు. అప్పటి నుంచి స్నేహితులు. కాగా ఇద్దరికీ నల్లగొండలోని మహిళా డిగ్రీ కళాశాలలోనే సీటు లభించడంతో అదే స్నేహాన్ని కొనసాగిస్తూ ఓ హాస్టల్‌లో కలిసి ఉంటూ విద్యనభ్యసిస్తున్నారు. మంగళవారం నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల వెనకాల ఉన్న రాజీవ్ పార్క్‌లో గడ్డి మందు తాగారు. పార్కు బయటకు వచ్చి ఇద్దరూ స్పృహ తప్పి పడిపోవడంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని 108 ద్వారా వారిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఇద్దరూ చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతిచెందారు. అయితే, వాట్సప్ అకౌంట్‌కు వారు డిపిగా పెట్టుకున్న ఫొటోలను గుర్తుతెలియని వ్యక్తులు అశ్లీలంగా మార్చి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడంతో పాటు బెదిరించడం వల్లే విద్యార్థినులు ఆత్మహత్య చేసుకున్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**విద్యార్థినుల మృతిపై అనుమానాలు**

ఇన్‌స్టాగ్రామ్‌లో ఇద్దరి చాటింగ్‌ను గమనిస్తే.. ముందుగానే ఆత్మహత్యకు ప్లాన్ వేసుకున్నట్టు గుర్తించారు. శివాని ఓ ఫర్టిలైజర్ షాపు వద్దకు వెళ్లి గడ్డి మందు అడగ్గా.. వారు అమ్మనని చెప్పడంతో మా అమ్మ ఇమ్మంటుందని మనిషాకు ఫోన్ చేసి తల్లి, బిడ్డల్లాగా ఫోన్ మాట్లాడుకోవడంతో ఆ షాపు యజమాని నమ్మి మందు విక్రయించినట్టు తెలిసింది. చాటింగ్‌లో కూడా తెల్లవారుజామున ఇద్దరు మెసేజ్ చేసుకుని.. ఇంత పొద్దుగాల షాపులు తీయరు కదా అని మాట్లాడుకుని షాపులు తీసిన తర్వాత మందు కొనుగోలు చేసి ఆత్మహత్యాయత్నం చేసినట్టు తెలుస్తోంది. వారి మృతికి కారణాలపై పోలీసులు పలు కోణాల్లో విచారిస్తున్నారు.

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా**

విద్యార్థినుల ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షులు వరలక్ష్మి, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రసన్న మాట్లాడారు. ఉమెన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థినులు శివాని, మనిషా ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమన్నారు. ఇన్‌స్టాగ్రాంలో ఫొటోలను అశ్లీలకరంగా మార్ఫింగ్ చేసి రూ.15 లక్షలు ఇవ్వాలంటూ విద్యార్థినులను బ్లాక్‌మెయిల్ చేసిన వారిపై సమగ్ర విచారణ చేపట్టి శిక్షించాలని డిమాండ్ చేశారు.

# నగరంలో క్లౌడ్ నైన్ హాస్పిటల్ ప్రారంభం

హైదరాబాద్ : మాతా శిశు సంరక్షణలో భారత్‌లో అత్యంత ప్రీమియం ఆస్పత్రి అయిన క్లౌడ్ నైన్ నగరంలోని హైటెక్ సిటీ వద్ద తన బర్తింగ్ సెంటర్‌ను ప్రారంభించింది. దీంతో బంజారా హిల్స్‌లో బర్త్ ప్లేస్‌ను స్వాధీనం చేసుకున్న తరువాత తమ సంస్థ హైదరాబాద్ ప్రాంతంలో రెండో ప్రత్యేక బొటిక్ ఉమెన్ అండ్ చైల్డ్ కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లయ్యిందని పేర్కొంది. ఈ యూనిట్‌లో గైనకాలజీ, పీడియాట్రిక్స్, ఫెర్టిలిటీ రంగంలో ప్రత్యేకత కలిగిన సీనియర్ వైద్య బృందాలు ఉంటాయని ఆ సంస్థ వ్యవస్థాపకుడు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ కిశోర్ కుమార్ తెలిపారు.


**GAYATRI BIOORGANICS LIMITED**

6-3-1090, TSR Towers, B Block, Third Floor, Rajbhavan Road, Somajiguda, Hyderabad-500082, Telangana. CIN: L24110TG1991PLC013512

**32వ వార్షిక సర్వసభ్య సమావేశం, పుస్తక ముగింపు, రికార్డు తేది మరియు రిమోట్ ఇ-ఓటింగ్ సమాచార ప్రకటన**

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, ఏజియం నోటీసులో ఇవ్వబడినట్లుగా, వ్యాపార సమీక్షకుగాను ("విసి") ఇతర ఆడియో-విజువల్ మాధ్యమాలు ("ఓఏవిఎం") ద్వారా గాయత్రి బయోఆర్గానిక్స్ లిమిటెడ్ యొక్క సభ్యుల 32వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజియం), గురువారం, 28 సెప్టెంబర్, 2023న ఉ॥10:00గం.లకు నిర్వహించబడును.

By Order of the Board
For Gayatri Bioorganics Limited
Sreedhara Reddy Kanaparthi
Whole time Director
DIN: 09608890

Place: Bengaluru
Date : 06-09-2023


# 16న భారీ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రారంభం

## పాలమూరు-రంగారెడ్డికు స్విచ్ఛాన్ చేయనున్న సిఎం కెసిఆర్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ప్రపంచంలోనే భారీ పంపులతో ఎత్తిపోతలకు పాలమూరు - రంగారెడ్డి సాగునీటి ప్రాజెక్టు సిద్ధమైంది. ఇటీవల డ్రైరన్‌ను విజయవంతంగా నిర్వహించిన అధి కారులు, అలాగే వెట్‌రన్‌కూ సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకు ఈ నెల 16న శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్ర సిఎం కె చంద్రశేఖర రావు నార్లపూర్ ఇన్‌టేక్ వద్ద స్విచ్ఛాన్ చేసి ప్రాజెక్టును ప్రజలకు అంకితం చేస్తారు. వెట్‌రన్‌లో భాగంగా రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న నార్లాపూర్ రిజర్వాయర్‌లోకి నీటిని ఎత్తిపోస్తారు.. ముఖ్యమంత్రి కెసిఆర్ కృష్ణానదికి ప్రత్యేక పూజలు చేయనున్నారు. అదేరోజున భారీ బహిరంగసభను ప్రభుత్వం నిర్వహించనుంది. ఆయా జిల్లాల ప్రజలనుద్దేశించి సిఎం ప్రసంగిస్తారు. ఆయా జిల్లాల్లోని పల్లెపల్లె నుంచి ప్రజలు, గ్రామ సర్పంచులు ఈ బహిరంగసభకు ఆహ్వానించనున్నారు. ఎత్తిపోతల కృష్ణమ్మ జలాలను కలశాలతో ప్రతి గ్రామానికి తీసుకెళ్లి ఈ నెల 17న ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల్లోని ప్రతి గ్రామంలో దేవుళ్ల పాదాలకు అభిషేకం చేయనున్నారని సిఎం కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో తెలియజేసింది.

**దక్షిణ తెలంగాణకు పండుగ రోజు : సిఎం కెసిఆర్**

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అడ్డంకులు తొలగాయని సిఎం తెలిపారు. దక్షిణ తెలంగాణకు ఇది పండుగ రోజులాంటిదని, పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు సాకారమైందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు స్ఫూర్తితోనే పాలమూరు రంగారెడ్డిని పూర్తి చేయాలని, పట్టుదలతో ఈ పథకాన్ని కొలిక్కిరావడంలో కీలకపాత్ర పోషించిన సిఎంఒ అధికారులు, సాగునీటిశాఖ ఉన్నతాధికారులకు అభినంద నలు, శుభాకాంక్షలు తెలిపారు. పర్యావరణ అనుమతులతో పాటు అనేక అడ్డంకులను అధిగమించి చేపట్టిన పాల మూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో దక్షిణ తెలంగాణలోని పల్లెపల్లెకు తాగునీరు, సాగునీరు అందనుందని చెప్పారు. బంగారు తెలంగాణ లక్ష్యం సంపూర్ణం కానున్నదని సిఎం అభిప్రాయపడ్డారు.

**పాల్గొన్న ప్రముఖులు**

ఈ సమీక్షలో మంత్రులు పి సబితాఇంద్రారెడ్డి, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, వి శ్రీనివాస్‌గౌడ్, సత్యవతి రాథోడ్, ఎంపిలు రంజిత్ రెడ్డి, పి రాములు, ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్సీలు వాణీదేవి, మధుసూదనాచారి, దేశపతి శ్రీనివాస్, కసిరెడ్డి నారాయణరెడ్డి, దయానంద్ గుప్తా, స్పోర్ట్స్ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయగౌడ్, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మెన్, కమిషనర్ ఇంతియాజ్ ఇషాక్, టిఎస్ జిసిసి చైర్మెన్ రమావత్ వల్యా నాయక్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సిఎం ముఖ్య సలహాదారు సోమేష్‌కుమార్, ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి ప్రభాకర్‌రావు, ఎమ్మెల్యేలు, ఇతర ఇరిగేషన్, అధికారులు పాల్గొన్నారు.

## జయరాజ్‌కు కాళోజీ అవార్డు

### 9న ప్రదానం

సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో విశేష కృషి చేసిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఇచ్చే కాళోజీ నారాయణరావు అవార్డు ప్రముఖ కవి, పాటల రచయిత జయరాజ్‌ను వరించింది. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీ సిఫార్సుల మేరకు 2023 సంవత్సరానికిగాను కాళోజీ నారాయణరావు అవార్డుకు జయరాజ్‌ను ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంపిక చేశారు. ఈ నెల 9వ తేదీన కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా నిర్వహించే అధికారిక కార్యక్రమంలో అవార్డు అందించనున్నారు. అవార్డు కింద రూ.1,01,116 నగదు, జ్ఞాపికను అందించి జయరాజ్‌ను సత్కరించనున్నారు. మహబూబాబాద్ జిల్లాకు చెందిన జయరాజ్ చిన్ననాటి నుంచి ఎన్నో కష్టాలను అధిగమించి కవిగా పేరు తెచ్చుకున్నారు. పేద దళిత కుటుంబానికి చెందిన జయరాజ్ వివక్ష లేని సమసమాజం కోసం కృషి చేశారు. తెలంగాణ ఉద్యమ కాలంలో గ్రామ గ్రామాన తిరుగుతూ తన ఆట, పాట, గానం ద్వారా ప్రజల్లో ఉద్యమ భావజాలాన్ని రగిలించారు. ప్రకృతి గొప్పదనాన్ని వర్ణిస్తూ, పర్యావరణ పరిరక్షణ కోసం పలు పాటలు రచించారు. మనిషికి, ప్రకృతికి మధ్య ఉన్న సంబంధాన్ని తన సాహిత్యం ద్వారా సున్నితంగా విశ్లేషించారు.

## విడదీసి పాలిస్తున్న..

# ఎమ్మెల్యే రెడ్యానాయక్ వైఖరి మారాలి

## మండిపడ్డ మంత్రి అనుచరులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ బిఆర్ఎస్ పార్టీని విడదీసి పాలిస్తున్నారని, ఇప్పటికైనా వారి వైఖరిలో మార్పు రావాలని మంత్రి సత్యవతి రాథోడ్ అనుచరులు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, మరిపెడ మేజర్ గ్రామ మాజీ సర్పంచ్ పానుగోతు రామ్ లాల్, మెంచు అశోక్, అబ్జల్ పాషాలతో కలిసి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్ పర్యటించిన ప్రాంతంలో ఎక్కడ గొడవ జరిగినా మంత్రి సత్యవతి అనుచరులే గొడవలు చేస్తున్నారని ఆమెపై బహిరంగ ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. మంత్రి 2018 ఎమ్మెల్యే ఎన్నికల్లో తనకు సపోర్ట్ చేయలేదని ఎమ్మెల్యే ఆరోపించడం సరైంది కాదన్నారు. ఆమె లేకపోతే మీరు గెలిచేవారా.. అని ప్రశ్నించారు. వాళ్ల పాత తెలుగుదేశం పార్టీ వాళ్లు, తాము పాత కాంగ్రెస్ పార్టీవాళ్లమంటూ రెండు గ్రూపుల మధ్య గెట్టుపెట్టి బీఆర్ఎస్ పార్టీని విభజించి పాలిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి ఏమొచ్చినా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, గ్రంథాలయ చైర్మెన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉన్న గ్రామాలకే పెడతారన్నారు. వారు చేసే తప్పిదాలపై ప్రభుత్వం దగ్గర నివేదిక ఉందని, ఇప్పటికైనా పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్తనూ కలుపుకొని పని చేయాలని కోరారు.


**IN THE COURT OF THE DEPUTY COMMISSIONER BENGALURU RURAL DISTRICT AT BEERASANDRA**

**L.N.D.SC/ST APPEAL No.43/2020**

**Between : Sri Muniyappa ... Petitioner**

**And: The Assistant Commissioner** and others ... **Respondents**

**NOTICES TO RESPONDENTS No.3 TO 5 BY WAY OF PAPER PUBLICATION UNDER ORDER 5 RULE 20 OF CPC**

**Respondent No.3, Sri. Chinnappa,** S/o Late, Muniyappa, Aged about 65 years, R/at Kempathimmanahalli village, Kasaba Hobli, Devanahalli Taluk, Bengaluru Rural District **Respondent No.4, Sri C. Indrareddy,** S/o Ramachandra Reddy, Aged about 63 years, R/at Street No.8, Himayath Nagara, Hyderabad-500029 Andhra Pradesh, **Respondent No.5: Sri K.Shivaram Sai,** S/o Late Subramanyam, Aged about 35 years, R/at Flat No.205, Metro Residency, Raj Bhavan Road, Hyderabad, Andhra Pradesh,

Whereas the above petition filed by the petitioner against the Respondents seeking set aside the orders passed by the 1st respondent in PTCL No.13/09-10 in respect of the property bearing Old SY.No.9, New Sy.No.2 measuring to an extent of 2 Acres situated at Kempathimmanahalli village, Kasaba Hobli, Devanahalli Taluk, Bengaluru Rural District. The above petition is posted for appearance of the Respondents No.3 to 6. The Respondents No.3 to 5 above mentioned are hereby noticed to appear in this court in person or through an advocate duly instructed to act on their behalf Hon'ble Deputy Commissioner, Bengaluru Rural Distrct, Beerasandra, at 3:00 pm on **15/09/2023**, If the Respondents No.3 to 5 fail on to appear on the said date, the above case will be heard and decided Ex-Parte on merits.

Given under my hand and seal of this Hon'ble court 21/08/2023

By order of the Court Hon'ble Deputy Commissioner Bengaluru Rural District at Beerasandra

Advocate for Service:
**SRI R. KESHAVAMURTHY**
Office at, 2nd floor, Abhaya Complex, Sulibele Road, Devanahalli Town.


# తెలంగాణ ఎన్నారైల క్షమాభిక్ష కోసం కెటిఆర్ ప్రయత్నం

- ఖైదీల విడుదల కోసం నిరంతరం కృషి చేస్తున్న మంత్రి
- తాజాగా దుబాయ్ రాజు క్షమాభిక్ష కోసం ప్రయత్నాలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

దుబాయ్‌లోని అవీర్ జైల్లో శిక్ష అనుభవిస్తున్న తెలంగాణ ఎన్నారైల విడుదల కోసం మంత్రి కెటిఆర్ మరోసారి ప్రయత్నిస్తున్నారు. దుబాయ్ పర్యటనలో ఉన్న మంత్రి కెటిఆర్ సిరిసిల్ల జిల్లాకు చెందిన ఐదుగురు ఖైదీల విడుదల కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. పెట్టుబడుల కోసం దుబాయ్‌లో పర్యటిస్తున్న కెటిఆర్ ఖైదీల విడుదల అంశాన్ని అక్కడి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. జైలు శిక్ష అనుభవిస్తున్న ఖైదీల కుటుంబ సభ్యులు, బంధువులు, ఈ కేసును వాదిస్తున్న అరబ్ లాయర్, దుబాయ్‌లో భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయ అధికారులు, దుబాయ్ ప్రభుత్వ అధికారులతో బుధవారం మంత్రి కెటిఆర్ మాట్లాడారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన శివరాత్రి రవి, శివరాత్రి మల్లేష్, గొల్లెం నాంపల్లి, దుండగుల లక్ష్మణ్, శివరాత్రి హనుమంతులు ఒక కేసులో భాగంగా దుబాయ్‌లో జైలు శిక్ష అనుభవిస్తున్నారు. దాదాపు 15 ఏళ్లకు పైగా శిక్ష పూర్తి చేసుకున్నారు. ఇప్పటికే ఈ నేరంలో ప్రాణం కోల్పోయిన నేపాల్‌కు చెందిన బాధిత కుటుంబం దగ్గరికి గతంలో వెళ్లిన మంత్రి కెటిఆర్ దియ్యా సొమ్ము(బ్లడ్ మనీ) అందించారు. ఆ తర్వాత ఆ కుటుంబం క్షమాభిక్ష పత్రాన్ని దుబాయ్ ప్రభుత్వానికి సమర్పించారు. అయితే ఇతర కారణాలు, నేరం తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం క్షమాభిక్షను ఇప్పటిదాకా ఇవ్వలేదు. ఆరు నెలల కింద మరోసారి మంత్రి కెటిఆర్ ప్రత్యేకంగా దుబాయ్ లాయర్‌కు అవసరమైన ఫీజులు చెల్లించి, తన కార్యాలయ అధికారులను దుబాయ్ పంపించి మరీ ఈ వ్యవహారం తాలూకు పురోగతిని సమీక్షించారు. ఇప్పటికే బాధిత కుటుంబానికి రూ.15లక్షల నష్టపరిహాన్ని షరియా చట్టం ప్రకారం దియ్య(బ్లడ్ మనీ) రూపంలో అందించినట్టు తెలిపారు. అంతకుముందు జరిగిన బిజినెస్ సమావేశాల సందర్భంగా రాజ కుటుంబానికి అత్యంత దగ్గర ఉన్న పలువురు వ్యాపారవేత్తలతో కూడా ఈ విషయాన్ని ప్రస్తావించి, మానవతా దృక్పథంతో తెలంగాణ ఎన్నారైల క్షమాభిక్ష కోసం సహకరించాలని కోరారు. మంత్రి కేటీఆర్ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి, దుబాయ్ ప్రభుత్వంతో ఈ విషయాన్ని స్థానిక చట్టాల మేర చర్చించేందుకు పనిచేస్తామని మంత్రికి వారు హామీ ఇచ్చారు.

# కార్స్24 వేగంగా విస్తరణ

హైదరాబాద్ : సెకండ్ హ్యాండ్ (యూజ్డ్) కార్లను విక్రయించే కార్స్ 24 శరవేగంగా కార్యకలాపాలు విస్తోరిస్తోందని ఆ సంస్థ ఫౌండర్ గజేంద్ర జంగిద్ తెలిపారు. వాడిన కార్ల విక్రయాల్లో హైదరాబాద్ అగ్రస్థానంలో ఉందన్నారు. గతేడాది ప్రథమార్థం అమ్మకాలతో పోల్చితే ఈ ఏడాది ప్రథమార్థంలో విక్రయాలు 156 శాతం పెరిగాయన్నారు. 2016లో కార్స్24 తెలంగాణ మార్కెట్లోకి ప్రవేశించిందన్నారు. అప్పటి నుంచి వేగంగా విస్తోరిస్తోందన్నారు. రాష్ట్రంలోని నాలుగు నగరాల్లో కార్యకలాపాలు కలిగి ఉన్నామన్నారు. హైదరాబాద్‌లో ఆటోమొబైల్ రంగం గణనీయమైన వృద్ధి జరుగుతోందన్నారు.


**7SEAS ENTERTAINMENT LIMITED**

5th Floor, Plot No.92, 93 & 94, Kavuri Hills, Madhapur, Hyderabad, Telangana - 500081.

**32వ వార్షిక సర్వసభ్య సమావేశం, పుస్తక ముగింపు మరియు రిమోట్ ఇ-ఓటింగ్ సమాచారపు ప్రకటన**

For 7Seas Entertainment Limited
Sd/-
L. Maruti Sanker
Managing Director

Place : Hyderabad
Date : 07-09-2023

## సోనియా లేఖలో మహిళా బిల్లు లేకపోవడం బాధాకరం

- ఎమ్మెల్సీ కవిత

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై ప్రధానికి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ రాసిన లేఖలో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రస్తావన లేకపోవడం బాధాకరమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. అత్యవసరంగా చర్చించాలంటూ సోనియాగాంధీ ప్రస్తావించిన తొమ్మిది అంశాల్లో మహిళా బిల్లును విస్మరించడం శోచనీయమన్నారు. చట్టసభల్లో మహిళలకు ప్రాతినిధ్యం ముఖ్యమైన జాతీయ అంశం కాదా? అని కవిత బుధవారం ప్రశ్నించారు. లింగ సమానత్వం కోసం.. బలమైన వాదన కోసం దేశం ఎదురు చూస్తోందన్నారు.

## జూనియర్ లెక్చరర్ల వేతనాలు చెల్లించండి

- సిఎం కెసిఆర్‌కు రేవంత్ లేఖ

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

తెలంగాణలో కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్ల వేతనాలు వెంటనే చెల్లించాలని టిపిసిసి అధ్యక్షులు, ఎంపి ఎనుముల రేవంత్‌రెడ్డి కోరారు. రాష్ట్ర సాధన ఉద్యమంలోనూ కాంట్రాక్టు ఉద్యోగులు, జూనియర్ లెక్చరర్లు కీలక భూమిక పోషించారని గుర్తు చేశారు. బుధవారం ఈ మేరకు సిఎంకే రేవంత్ లేఖ రాశారు. ప్రత్యేక రాష్ట్రం రాగానే ఒక్క సంతకంతో అందరినీ రెగ్యులర్ చేస్తానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. 2014 టిఆర్ఎస్ మ్యానిఫెస్టోలోనూ ఈ అంశాన్ని చేర్చినట్టు తెలిపారు. ఆశించినట్లే తెలంగాణ రాష్ట్రం వచ్చిందనీ, కానీ కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్లను మాత్రం రెగ్యులర్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 'విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్నా సకాలంలో జీతాలు లేక వందలాది మంది అవస్థలు పడుతున్నారు. నెలల తరబడి జీతాలు రాక కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారింది. ఇఎంఐలు సకాలంలో కట్టలేక, ఇబ్బందులు పడుతున్నారు. మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అసలు ఏ రోజు జీతం పడుతుందో కూడా తెలియని దుస్థితి వచ్చింది. ఇదేనా ఎంప్లాయి ఫ్రెండ్లీ ప్రభుత్వం అంటే? అని ప్రశ్నించారు. ధనిక రాష్ట్రమని చెప్పుకోవడమే తప్ప కాంట్రాక్టు లెక్చరర్స్‌కు వేతనాలు చెల్లించలేని దుస్థితి ఏర్పడింది. వారికి సకాలంలో జీతాలు వచ్చేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. లేనిపక్షంలో వారి పోరాటానికి కాంగ్రెస్ పార్టీ మద్దతుగా నిలవడమే కాక, వారి తరపున ప్రత్యక్ష కార్యాచరణకు సైతం సిద్ధమవుతాం' అని రేవంత్ హెచ్చరించారు.

# 'గులాబీ'లో గుబులు

- టికెట్ల కేటాయింపుపై ఆశావహుల్లో అసంతృప్తి
- వేరే పార్టీలోకి అధికార పార్టీ నేతలు
- మంచిర్యాల టికెట్ బిసిలకు ఇవ్వాలని డిమాండ్
- స్వతంత్రంగా బిసి అభ్యర్థిని బరిలో నిలిపేందుకు సమాయత్తం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అధికార బిఆర్ఎస్ పార్టీలో అసమ్మతి గళం తారా స్థాయికి చేరింది. టికెట్ల కేటాయింపు పూర్తయిన నాటి నుంచి అసంతృప్తులు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ఇన్నాండ్లు టికెట్‌పై గంపెడాశలు పెట్టుకున్న ఆశావహుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఫలితంగా వారి అనుచరులు బిఆర్ఎస్‌ను వీడేందుకు సిద్ధమవుతున్నారు. మంచిర్యాలలో ఈ పరిస్థితి మరింత అధికమవుతోంది. తాజాగా హాజీపూర్ జడ్‌పిటిసి శిల్ప, మాజీ జడ్‌పిటిసి ఆశాలత, దండేపల్లి ఎంపిపి గడ్డం శ్రీనివాస్‌తో పాటు ముఖ్య నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం చర్చనీయాంశమైంది. వీరితోపాటు ఖానాపూర్ నియోజకవర్గంలోనూ గులాబీ పార్టీ ముఖ్య నాయకులు సైతం కాంగ్రెస్‌లో చేరడం అధికార పార్టీలో అసమ్మతి ఏ స్థాయిలో ఉందో తెలియజేస్తోంది.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలు ఉండగా ఏడింటిలో సిట్టింగ్ ఎమ్మెల్యేలకే బిఆర్ఎస్ అధిష్టానం మళ్లీ టికెట్లు కేటాయించింది. ఖానాపూర్, బోథ్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల్లో సిట్టింగ్‌లను మార్చి కొత్త వారికి టికెట్లు ఇచ్చింది. మార్చిన స్థానాలతోపాటు తాజాగా సిట్టింగ్‌లకు కేటాయించిన స్థానాల్లోనూ ఈసారి తమకు పార్టీ టికెట్లు వస్తాయని అనేక మంది ఆశావహులు ఆశలు పెట్టుకున్నారు. మూడు స్థానాల్లో మినహా మిగతా చోట్ల కొత్త వారిని అధిష్టానం పరిగణనలోకి తీసుకోలేదు. దీంతో ఆయా స్థానాలు ఆశించిన పలువురు నేతలు అసంతృప్తిలో ఉన్నారు. మంచిర్యాలలో సిట్టింగ్ ఎమ్మెల్యే దివాకర్‌రావుకు మరోసారి టికెట్ దక్కింది. ఈ స్థానం నుంచి మాజీ ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ పుస్కూరి రామ్మోహన్‌రావు ఆశించారు. కానీ అధిష్టానం ఈయన పేరును పరిగణనలోకి తీసుకోలేదు. దీంతో ఆయన అనుచరులు, ముఖ్య కార్య కర్తలు గులాబీ పార్టీని వీడి హస్తం పార్టీలో చేరిపోయారు. ఖానాపూర్ నియోజకవర్గంలోనూ పలువురు బిఆర్ఎస్ పార్టీనీ వీడారు. ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే రేఖానాయక్‌కు టికెట్ లభించకపోడంతో ఆమె అనుచరులు, నాయకులు కొందరు కాంగ్రెస్‌లో చేరారు. జన్నారం మాజీ ఎంపిపి శంకరయ్య, అనుచరులు హస్తం పార్టీలో చేరిపోయారు. కడెం మండలంలోనూ పలువురు యువకులు కాంగ్రెస్‌లో చేరడం ప్రాధాన్యం సంతరించుకుంది. ముధోల్‌లోనూ సిట్టింగ్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి అసమ్మతి సెగ తగిలింది. ఆయనకు టికెట్ ఇవ్వకూడదని ఆ నియోజకవర్గానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. ఇలా పలు నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ టికెట్లు దక్కని వారు అధిష్టానం తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉండగా మరి కొందరు ప్రత్యామ్నాయం వైపు చూస్తున్నట్టు తెలుస్తోంది.

**మంచిర్యాలలో ఏకతాటిపై బిసిలు..!**

మంచిర్యాల నియోజకవర్గంలో 20ఏండ్లకు పైబడి అగ్ర వర్ణాలే ఎమ్మెల్యేలుగా ఎన్నికవుతున్నారు. ప్రధాన పార్టీలన్నీ వారికే టికెట్లు కేటాయించడంతో ఇందులో ఎవరు గెలిచినా అగ్రవర్ణాల వ్యక్తే ఎమ్మెల్యేగా ఉంటున్నారని బిసిలు భావిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో బిసిల ఓట్లు గణనీయంగా ఉన్నప్పటికీ చట్టసభల్లో ప్రాతినిధ్యం లభించడం లేదు. గతంలో లక్షెట్టిపేట నియోజకవర్గం ఉన్న సమయంలో 1978లో జనతా పార్టీ నుంచి చుంచు లక్ష్మయ్య ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తరువాత ప్రతి ఎన్నికల్లోనూ బిసిల ప్రాతినిధ్యం లేకుండా పోయింది. నియోజకవర్గాల పునర్విభజన లో మంచిర్యాల నియోజకవర్గ కేంద్రంగా మారిన పరిస్థితిలో మార్పురావడం లేదని బిసిలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# కార్మికుల వేతన బకాయి చెల్లించాలి

- సిరిసిల్లలో డివైడర్, పార్కుల పారిశుధ్య సిబ్బంది నిరసన

ధర్నా చేస్తున్న డివైడర్, పార్కుల పారిశుధ్య కార్మికులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని డివైడర్, పార్కుల్లో పనిచేస్తున్న కార్మికులు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయం వద్ద బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు మూషం రమేష్ మాట్లాడుతూ.. నెలల తరబడి వేతనాలు ఇవ్వకుంటే కార్మికులు కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ప్రశ్నించారు. నెలనెలా వేతనాలు అందకపోవడంతో కార్మికులు పస్తులుండి పనిచేయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అడిగిన ప్రతిసారీ బిల్లులు రాలేదని, వచ్చిన తర్వాత అందిస్తామని కాంట్రాక్టర్లు చెప్పడం పరిపాటిగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిలదీసి అడిగితే పని నుంచి తొలగిస్తామని బెదిరించడం దారుణమన్నారు. ఓ కార్మికురాలి భర్త వైద్యం కోసం డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఆమెకు రావలసిన వేతనం వస్తే భర్తకు వైద్యం చేయించాలని చూస్తోందని వాపోయారు. ఇప్పటికైనా కార్మికులకు బకాయి వేతనం వెంటనే అందించాలని డిమాండ్ చేశారు.

## నామినీల పేర్లను నమోదు చేయాలి

- బ్యాంక్‌లకు మంత్రి సీతారామన్ ఆదేశాలు

**ముంబయి :** ఆర్థిక సంస్థలు తప్పకుండా ఖాతాదారులకు సంబంధించిన నామినీల (వారసుల) పేర్లను తప్పకుండా నమోదు చేయాలని ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. భవిష్యత్‌లో క్లెయిము చేసుకోని నగదు సమస్య రాకుండా బ్యాంక్‌లు, ఆర్థిక సంస్థలు, మ్యూచువల్ ఫండ్స్, స్టాక్ మార్కెట్లతో సహా అన్ని ఆర్థిక సంస్థలు నామినీల పేర్లను తీసుకోవాలని ఆదేశించారు. తమ ఖాతాదారుల నామినీల పేర్లు, చిరునామాలను తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలన్నారు.

## హల్దీరామ్స్‌పై టాటా గ్రూపు దృష్టి..!

- మెజారిటీ వాటా స్వాధీనానికి చర్చలు

**న్యూఢిల్లీ :** ప్రముఖ స్నాక్స్ తయారీ కంపెనీ హల్దీరామ్స్‌పై టాటా గ్రూపు కన్ను పడింది. ఆ సంస్థల్లోని మెజారిటీ వాటాలను కొనుగోలు చేయడానికి చర్చలు జరుపుతోన్నట్లు సంబంధిత వర్గాల సమాచారం. హల్దీరామ్స్‌లో 51 శాతం వాటాల స్వాధీనానికి టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ కంపెనీ ఆసక్తి చూపుతోంది. కాగా.. హల్దీరామ్ 10 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.80వేల కోట్లు) విలువగా పేర్కొన్నట్లు సమాచారం. హల్దీరామ్స్ చెప్తోన్న విలువ చాలా ఎక్కువగా ఉందని.. అంత ఉండకపోవచ్చని టాటా గ్రూపు పేర్కొందని తెలుస్తోంది. కాగా.. ఈ వార్తలను టాటా గ్రూపు ప్రతినిధి కొట్టిపారేశారు. మరోవైపు హల్దీరామ్స్ దీనిపై స్పందించడానికి నిరాకరించింది. భారత స్నాక్స్ మార్కెట్‌లో హల్దీరామ్స్ 13 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉంది.

## హైదరాబాద్ మార్కెట్లోకి హోండా ఎలివేట్

**హైదరాబాద్ :** ప్రముఖ కార్ల తయారీ కంపెనీ హోండా కార్స్ ఇండియా తన మధ్యస్థాయి ఎస్‌యువి ఎలివేట్‌ను హైదరాబాద్ మార్కెట్లోకి విడుదల చేసింది. బుధవారం దీన్ని ఆ కంపెనీ నేషనల్ సేల్స్ హెడ్ నిఖిల్ సరీన్, ప్రొడక్ట్ హెడ్ గుర్మిత్ సింగ్, మార్కెటింగ్ జిఎం సబా ఖాన్ ఆవిష్కరించారు. ఎలివేట్ ఎక్స్‌షోరూం ధరల శ్రేణిని రూ.10,99,900-15,99,900గా నిర్ణయించింది.

## యూజ్డ్ కార్ల విక్రయాల్లో హైదరాబాద్ టాప్ : కార్స్24

**హైదరాబాద్:** యూజ్డ్ కార్ల విక్రయాల్లో హైదరాబాద్ అగ్రస్థానంలో ఉందని కార్స్24 ఫౌండర్ గజేంద్ర జంగిద్ అన్నారు. 2022 సంవత్సరం ప్రథమార్థంతో పోల్చితే ఈ ఏడాది ప్రథమార్థంలో అమ్మకాలు ఏకం గా 156 శాతం వద్ధి చెందాయన్నారు. వినియోగదారుల ప్రా?ధాన్యాల్లో మార్పులు సహా వాహన యాజమాన్య వ్యయాలు తగ్గటం ఇందుకు ప్రధాన కారణాలుగా ఉన్నాయని తెలిపారు. 2016లో కార్స్24 తెలంగాణ మార్కెట్లోకి అడుగుపెట్టిందని, అప్పటి నుంచి శరవేగంగా కార్యకలాపాలు విస్తరిస్తూ వస్తోందన్నారు. రాష్ట్రంలోని మరో 4 నగరాల్లో కార్స్24.. యూజ్డ్ కార్ల విక్రయాలు, కొనుగోలు వంటి సేవలందిస్తోందన్నారు.

నటుడు మురళీమోహన్ సత్కరిస్తున్న దృశ్యం

## తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు నంది నాటక ప్రదర్శనలు పునద్ధరించాలి

- ప్రముఖ నటుడు మురళీమోహన్

ప్రజాశక్తి - కల్చరల్

గతంలో సమైక్య రాష్ట్రంలో సినిమా, టివి నాటకాలకు ప్రభుత్వ ఆధ్వర్యంలో నంది అవార్డుల పోటీలు వుండేవని రాష్ట్ర విభజన తరువాత ఎ ప్రభుత్వం పట్టించుకోవటం లేదని ప్రముఖ నటుడు సినీ నిర్మాత మురళీ మోహన్ ఆవేదన వ్యక్తంచేశారు. ఎక్కడైతే కళలు విలసిల్లు తాయో ఆక్కడ ప్రశాంతత అభివృద్ధి ఉంటుందని ఆయన అన్నారు. తిరిగి రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నంది అవార్డులను పునద్ధరించాలని కొరారు. రవీంద్ర భారతి ప్రధాన వేదికపై బుధవారం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కళా పోషకుడు సారిపల్లి కొండలరావు సారథ్యంలో యువ కళా వాహిని నిర్వహణలో అక్కినేని నాటక కళా పరిషత్ వారి మూడు రోజుల పాటు జరిగే 29వ ఉభయ తెలుగు రాష్ట్ర స్థాయి నాటిక పోటీలు ఆరంభం అయ్యాయి. ముఖ్య అతిథిగా మురళీ మోహన్ పాల్గొని మాట్లాడుతూ నాటక పరిషత్ నిర్వహించటం సులువు కాదని కొండలరావు 29 ఏళ్లుగా నాటిక పోటీలు అక్కినేని పేరిట నిర్వహించడం అపూర్వం అన్నారు. గొప్ప వ్యక్తి బ్రతికి ఉన్నప్పుడు గౌరవించడం సహజమే కానీ మరణించిన తరువాత కూడా ఆ వ్యక్తి పేరును చిరస్థాయిగా నిలిచేలా చేయడం అరుదన్నారు. అట్టి అరుదైన పని కొండలరావు చేయడం అక్కినేని పట్ల ఆయనకు ఉన్న అపార అభిమానానికి నిదర్శనం అన్నారు. అక్కినేని నాటక రంగం నుంచి సినీ రంగానికి వచ్చి ఎన్నో ఆటుపోట్లు తిని ఉన్నత స్థాయి కి చేరుకున్నారని గుర్తు చేశారు సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సురభి నాటకప్రదర్శనలు, తెలుగులో ప్రయోగాత్మక సాంఘీక నాటకాలు, ఇతర భాషా నాటకాలుతో పాటు యువ నాటక ఉత్సవాలతో యువతను ఎంకరేజ్ చేస్తోందని తెలిపారు. అధ్యక్షత వహించిన సారిపల్లి కొండలరావు అక్కినేనితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఈ 28 ఏళ్ల నాటక పోటీలు ఎంత ఖర్చు ఐనా వెను కాడక కొత్త నాటకాలు నటులను వెలుగులోకి తెస్తున్నామని తెలిపారు. లంకా లక్ష్మీ నారాయణ స్వాగతం పలికారు.

## ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో పొగలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సికింద్రాబాద్ నుంచి శాలీమార్ వైపు వెళ్తున్న ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో పొగలు రావడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. ఒక్కసారిగా పొగలు రావడంతో రైలు దిగి పరుగులు పెట్టారు. బ్రేక్ లైనర్లు పట్టి వేయడంతో గార్డు బోగీలో పొగలు వచ్చినట్లు సిబ్బంది గమనించారు. దీంతో వెంటనే మహబూబాబాద్ జిల్లా గుండ్రాతిమడుగు రైల్వే స్టేషన్ సమీపంలో రైలును నిలిపివేశారు. దాదాపు 30 నిమిషాల పాటు మరమ్మతులు చేసి యథాతథంగా రైలును ముందుకు నడిపించారు.

## బొడ్రాయి పండుగలో దళితులకు అవమానం

- పట్టినాగులపల్లిలో అగ్రవర్ణాల దాడి
- పోలీస్ స్టేషన్‌లో దళితుల ఫిర్యాదు

అవమానించారని ఆవేదన వ్యక్తం చేస్తున్న దళితుడు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్ నగరానికి కూతవేటు దూరంలో ఉన్న నార్సింగి మున్సిపాలిటీలోని వట్టినాగులపల్లిలో బొడ్రాయి పండుగ సందర్భంగా దళితులకు అవమానం జరిగింది. దళితులు బోనాలు తీసుకెళ్తున్న సందర్భంగా అగ్రవర్ణాల వారు కొందరు దాడి చేశారు. దళిత మహిళలు బోనాలు తీసుకెళ్లేందుకు వీల్లేదంటూ అవమానించారు. దీంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. అగ్రకులస్తులు బోనాలు చేసిన తర్వాత మీరు చేసుకోవాలంటూ చెప్పడంతో ఉద్రిక్త వాతవారణం నెలకొంది. తమను కులం పేరుతో దూషించారని దళిత మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇష్టం వచ్చినట్టు బూతులు తిడుతూ కిందపడేశారని వాపోయారు. తమకు న్యాయం చేయాలంటూ దళితులందరూ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమపై దాడి చేసిన వారిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత నాయకులు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు.

## శిష్యుల భవిష్యత్తు వృద్ధికి రాత రాసే వారే గురువులు

ప్రజాశక్తి కల్చరల్

శిష్యులు భవిష్యత్ లో ఉన్నతి వృద్ధి చెందేలా రాత రాసే వారే గురువులు అని ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కెవి రమణ అన్నారు. తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్‌టిఆర్ కళా మందిరంలో శ్రీ రామ సాంస్కృతిక సంస్థ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో గురు వందనం పేరిట సంగీత గురువు రామాచారికి శిష్య బృందం సత్కార మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. రామాచారి శిష్యులతో పాటు ప్రముఖ గాయకులు వినోద్ బాబు, విజయ లక్ష్మి, సురేఖ తదితరులు విఖ్యాత గాయకుడు బాలు సహ గాయనీగాయకులతో కలసి పలు పాటలు పాడారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ రమణ పాల్గొని రామాచారిని శ్రీరామబాలు సంగీతసేవా పురస్కారంతో సత్కరించి మాట్లాడారు. మనిషి ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉన్న వారే జీవితాన్ని అర్థం చేసుకున్న వారని అన్నారు. అధ్యక్షత వహించిన అన్నమాచార్య సంకీర్తనల విశ్లేషణ గ్రంథ కర్త గరికపాటి వెంకట్, దైవజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్న కార్యక్రమానికి తులసీ రామ్ వ్యాఖ్యానం చేయగా గొర్తి చంద్ర శేఖర్ పర్యవేక్షణ చేశారు

## మూడ్రోజుల పాటు అభిప్రాయాల సేకరణ

- ముగిసిన కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ భేటీ
- ఈ నెల మూడో వారంలో మొదటి జాబితా

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

కాంగ్రెస్ అభ్యర్థిత్వం కోసం వచ్చిన వెయ్యి దరఖాస్తులను పరిశీలించేందుకు మూడు రోజులుగా తెలంగాణ రాష్ట్ర స్క్రీనింగ్ కమిటీ అభిప్రాయసేకరణ చేపట్టింది. రెండ్రోజులు గాంధీ భవన్‌లో నిర్వహించిన స్క్రీనింగ్ కమిటీ బుధవారం హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ హోటల్‌లో స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. దీనికి స్క్రీనింగ్ కమిటీ సభ్యులంతా హాజరయ్యారు. రాష్ట్ర స్థాయిలో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు తుది దశకు చేరుకుంది. నేడు తుది నివేదిక రూపొందించడం జరగనుంది. సాయంత్రం సీల్డ్ కవర్లో కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీకి, స్క్రీనింగ్ కమిటీ నివేదికను అందించనుంది. ఇప్పటికే దాదాపు 30 మంది సభ్యులను పేర్లు సూత్రప్రాయంగా అంగీకరించినట్టు తెలిసింది.మిగిలిన నియోజకవర్గాలకు స్క్రీనింగ్ కమిటీ అభ్యర్థులపై చర్చించింది. త్వరలోనే అన్ని నియోజకవర్గాలకు సంబంధించిన అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ పార్టీ వెలువరించనున్నట్టు సమాచారం. ప్రదేశ్ ఎలక్షన్ కమిటీ దరఖాస్తులపై చర్చించిన అంశాలను స్క్రీనింగ్ కమిటీ ముందుంచింది. దీంతోపాటు ప్రత్యేకంగా పిఇసి సభ్యులతో మరోసారి అభిప్రాయాలు తీసుకుంది.కమిటీకి వచ్చిన అభిప్రాయాలపై సమగ్రంగా చర్చించింది. తుదకు మూడు పేర్లను ఖరారు చేసి ఎఐసిసి స్క్రీనింగ్ కమిటీకి అందించనుంది. సెప్టెంబర్ మూడోవారంలో కాంగ్రెస్ మొదటి జాబితా విడుదల చేయనున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అక్టోబర్ రెండోవారంలో రెండో జాబితా ప్రకటించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతున్నది.

# రేపటి నుంచి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు

- 8న భారీ ర్యాలీ, బహిరంగ సభ
- 9,10న ప్రతినిధుల సభలు
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న అలిండియా అధ్యక్షులు విపి సాను
- రాష్ట్ర వ్యాప్తంగా 350 మంది ప్రతినిధుల హాజరు
- ఎస్ఎఫ్ఐ జెండాలతో ముస్తాబు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు ఈ నెల 8 నుంచి 10 తేదీ వరకు మూడ్రోజుల పాటు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నారు. 'అధ్యయనం-పోరాటం' నినాదంతో 'స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం' లక్ష్యాలతో 1970లో ఏర్పడిన ఎస్ఎఫ్ఐ దేశ వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తోంది. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వ హిస్తోంది. విద్యా రంగంలో ఎదురయ్యే సమస్యలతో పాటు సామాజిక బాధ్యతగా మెరుగైన సమాజం కోసం ప్రజల పక్షాన నికరంగా నిలబడి, ప్రజా పోరాటాలకు బాసటగా నిలుస్తోంది. గత కార్యక్రమాలను సమీక్షించుకుని భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకునేందుకు సంస్థాగతంగా మరింత బలపడేందుకు ప్లీనరీ సమావేశాలు నిర్వహించుకుంటోంది.

**భారీ ర్యాలీ, బహిరంగ సభ**

మూడ్రోజుల పాటు జరిగే ప్లీనరీ సమావేశాల జయప్రదం కోసం ఏర్పడిన ఆహ్వాన సంఘం ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సమావేశాల సందర్భంగా సంగారెడ్డి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 8న పట్టణంలో భారీ విద్యార్థి ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ ర్యాలీ సంగారెడ్డి పట్టణంలోని పాత బస్టాండ్ ఏరియా నుంచి వేలాది మంది విద్యార్థులు ర్యాలీగా కదం తొక్కుతూ బస్టాండ్ పక్కన ఉన్న కల్వకుంట్ల రోడ్‌లో నిర్వహించే బహిరంగ సభ వరకు సాగనుంది. బహిరంగ సభలో ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షులు వీపీ సాను, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, తాళ్ల నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవితో పాటు సంగారెడ్డి జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రసంగిస్తారు.

**ప్లీనరీ సమావేశాలకు సంగారెడ్డి ముస్తాబు**

సంగారెడ్డి పట్టణమంతా గోడ రాతలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, గోడ పోస్టర్లు, స్టికర్లు, జెండాలు, తోరణాలతో ముస్తాబు చేశారు. ప్రధాన కూడళ్లన్నీ ఎస్ఎఫ్ఐ జెండాలు, తోరణాలతో రెపరెపలాడుతున్నాయి. జిల్లాలోని సంగారెడ్డి, పటాన్‌చెరు, అందోల్, నారాయణఖేడ్, జహీరాబాద్ వంటి పట్టణాలతో పాటు మండల కేంద్రాల్లోనూ విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డి, పటాన్‌చెరు, జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్ ప్రాంతాల్లో విద్యా రంగ సమస్యలు, విద్యా హక్కు చట్టం, విద్య, ఉపాధి అవకాశాలు, మతోన్మాదం వంటి ఆంశాలపై సెమినార్లు నిర్వహించారు. అదే విధంగా ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థి నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బహిరంగ సభాస్థలితో పాటు ప్రతినిధుల సభకు హాల్, భోజనాలు, వసతి వంటి సదుపాయాలు ఏర్పాటు చేశారు.

**సెంట్ ఆంథోనీ కళాశాలలో ప్రతినిధుల సభ**

మూడు రోజుల పాటు నిర్వహించే ప్లీనరీ సమావేశాల్లో భాగంగా ప్రతినిధుల సభలు సెంట్ ఆంథోని డిగ్రీ కళాశాలలో జరగనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేయబడిన 350 మంది ప్రతినిధులు ఈ సమావేశాల్లో పాల్గొననున్నారు. ప్రతినిధుల సభ సందర్భంగా సంఘం జెండాను ఎగురవేయనున్నారు. ప్రతినిధుల హాల్‌లో భగత్ సింగ్, చేగువేరాతో పాటు స్ఫూర్తిదాయకమైన వ్యక్తుల ఫొటోలను ఏర్పాటు చేశారు.

# ఎమ్మెల్యే ముత్తిరెడ్డి నుంచి ప్రాణహాని

- 20 ఎకరాల భూమిపై కన్నేసిన ఎమ్మెల్యే
- న్యాయం జరగకపోతే ఆత్మహత్యే శరణ్యం
- నిజాం కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ భూక్యా తిరుపతి నాయక్ ఆరోపణ
- సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ న్యాయం చేయాలని విజ్ఞప్తి

సిఎంకు విజ్ఞప్తి చేస్తున్న తిరుపతి నాయక్, అతని భార్య మౌనిక

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి నుంచి తనకు ప్రాణహాని ఉందని, ప్రభుత్వం తమకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని జనగామ జిల్లా, తరిగొప్పుల మండలం బొత్తలపర్రె గ్రామానికి చెందిన బాధితుడు, నిజాం కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ భూక్యా తిరుపతి నాయక్, అతని భార్య మౌనిక అన్నారు. తమకు న్యాయం చేయాలని సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌కు విజ్ఞప్తి చేశారు. బుధవారం హైదరాబాద్ బషీర్‌బాగ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. బొత్తలపర్రె గ్రామంలో సర్వే నెం.49లోని తమ 20 ఎకరాల వ్యవసాయ భూమిపై ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కన్నేసి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. 30 ఏండ్ల కిందట భూమి అమ్ముకుని వెళ్లిన సమీప బంధువులను ఎమ్మెల్యే ముత్తిరెడ్డి తనపై, తన కుటుంబంపై ఉసిగొల్పి దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ 20 ఎకరాల భూమిని ఎమ్మెల్యే తన పలుకుబడితో అనుచరుల పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రికార్డుల్లో తన భూమి కనిపించకుండా పోయిందన్నారు. ఈ విషయమై జనగామ ఏసీపీ దేవేందర్ రెడ్డిని కలువగా "దున్నే వాడిదే భూమి" అంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ బెదిరింపులకు గురిచేశారని చెప్పారు. గతంలో తనపై మూడుసార్లు హత్యాయత్నం జరిగినట్టు చెప్పారు. వారం కిందట ఎమ్మెల్యే అనుచరులు తన వ్యవసాయ బావి దగ్గర మోటారు వైర్లు కట్ చేసి విద్యుత్ సరఫరా నిలిపేసి దాడికి పాల్పడ్డారన్నారు. తనపై, వృద్ధులైన తన తల్లిదండ్రులపై దాడులు జరుగుతున్నా పట్టించుకునే నాధుడు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు, తన తల్లిదండ్రులకు ఏం జరిగినా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి బాధ్యత వహించాలని హెచ్చరించారు. తనకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తానన్నారు. ఈ విషయంపై త్వరలో మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేసి.. అనంతరం గవర్నర్‌కు వినతిపత్రం సమర్పిస్తానని తిరుపతి నాయక్ తెలిపారు. వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకుని తనకు న్యాయం చేయాలని, లేకపోతే కుటుంబంతో కలిసి ఆత్మహత్య చేసుకుంటామని కన్నీటి పర్యంతమయ్యారు.